VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia Canada UK U.S.A. New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com
AAERI
QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 274, పేజీలు - 08

బుధవారం, ఫిబ్రవరి 19, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## వాదిస్తూనే వాలిపోయిన లాయర్

### - తెలంగాణ హైకోర్టులో తీవ్ర విషాదం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గుండెపోటు మరణాలు ఇటీవలి కాలంలో ఎక్కువైపోయాయి. అప్పటి వరకూ బాగానే ఉంటారు. కానీ హఠాత్తుగా కుప్పకూలిపోతారు. ఇలాంటి మరణం తెలంగాణ హైకోర్టులోనూ చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో ఒక సీనియర్ న్యాయవాది ఒక కేసులో వాదనలు వినిపిస్తూ గుండెపోటుకు గురై కుప్పకూలిపోయారు.

2లో..

## సైబర్ సేఫ్టీలో

# తెలంగాణ నంబర్ వన్

### - షీల్డ్ సమ్మిట్‌లో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది ఏకంగా రూ. 22,812 కోట్ల మేర దోచుకున్నారని ఒక అంచనా అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో తెలంగాణను నంబర్ వన్ గా నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. షీల్డ్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందించారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు షీల్డ్ 2025 వేదికగా మారింది. తెలంగాణను నంబర్ 1 సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు పనిచేస్తున్న మిమ్మల్ని కలుసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

### 1930 నంబర్ గుర్తుంచుకోండి

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ప్రస్తుత కాలంలో ఫేక్ న్యూస్ ప్రధానమైన ముప్పు. ఇది పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేసేందుకు, అన్ని రకాల వనరులు ప్రభుత్వం సమకూరుస్తోంది. దాంతో తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సిన అవసరం ఉంది. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయండి. ఇది సైబర్ నేరాలకు సంబంధించిన 24/7 హెల్ప్‌లైన్. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటి.

### అత్యంత కీలక సదస్సు షీల్డ్ 2025

నేరాల విధానం వేగంగా మారుతోంది కనుక షీల్డ్ 2025 అత్యంత కీలక సదస్సు. సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్లాన్స్ సిద్ధం చేయాలి. సైబర్ క్రైంను నియంత్రించడంలో దేశంలోనే మన రాష్ట్రం ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ నేరాలను అరికట్టేందుకు సంబంధిత

2లో..



## ఏంటా మాటలు? సమాజమే సిగ్గుపడేలా ఉన్నాయి

### - యూట్యూబర్ అల్హాబాదియాపై సుప్రీంకోర్టు ఫైర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వివాదాస్పద వ్యాఖ్యలతో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన యూట్యూబర్ రణ్‌వీర్ అల్లాబాడియా గురించి అందరికీ తెలిసిందే. అయితే అనేక రాష్ట్రాల్లో ఇతడిపై కేసులు నమోదు కాగా.. వాటన్నింటినీ క్లబ్ చేయాలని, అలాగే తనకు వస్తున్న బెదిరింపుల నుంచి కాపాడాలని ఇటీవలే సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే ఈరోజు విచారణ జరిపిన న్యాయస్థానం ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది. ముఖ్యంగా రణ్‌వీర్ అల్లాబాడియా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్రం పేరుతో

2లో..

## మృత్యుకుంభంగా మారిన మహా కుంభమేళా

### - పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో రచ్చ



కోల్కతా (ప్రశ్న న్యూస్) ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అది మహా కుంభ్ కాదు మృత్యు కుంభ్ అని అభివర్ణించారు. కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందని, పవిత్ర గంగమ్మ తల్లి అంటే తనకు పూజ్యభావం ఉందని తెలిపారు. కానీ యూపీలో

2లో..

# దళపతి ఇక దండయాత్రే

### - నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
### - హాజరుకానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ - ఇక ప్రత్యర్థులకు గుబులు తప్పదా




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి రాజకీయంగా యాక్టివ్ కానున్నారు. ఇందుకు నేడు ముహూర్తం కానుంది. వేదిక తెలంగాణ భవన్ కాబోతుంది. నేడు బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కానున్నారు. దాదాపు ఆరు నెలల తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్ కు వస్తుండటంతో గులాబీ దళంలో జోష్ నింపడం ఖాయంగా కనిపిస్తుంది. నేడు తెలంగాణ భవన్ లో కీలక సమావేశం జరగనుంది.

2లో..

## ఏపీ విద్యార్థులకు గుడ్ న్యూస్

### - సింఘానియా గ్రూప్‌తో ప్రభుత్వం ఒప్పందం



అమరావతి (ప్రశ్న న్యూస్) పాఠశాల విద్యా విధానంలో నూతన సంస్కరణలు తీసుకువస్తున్న ఏపీ ప్రభుత్వం..

2లో..

## వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు

### - వైసీపీ అధినేత జగన్

- కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్టన్న జగన్
- గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు
- వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వల్లభనేని వంశీపై చంద్రబాబు, లోకేష్ కుట్ర చేశారని వారి సామాజికవర్గం నుంచి వల్లభనేని వంశీ రాజకీయంగా ఎదురుగుతున్నారని కుట్ర చేసి జైల్లో పెట్టారని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి చేసిన కేసులో ఫిర్యాదుదారు



2లో..

## జగన్ పై పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం

### - చట్టాన్ని గౌరవించని వారికి సెల్యూట్ చేయబోమని హెచ్చరిక



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం మాజీ సీఎం జగన్ పై మండిపడింది. తాము నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తామని చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించని

2లో..

## బ్రెజిల్ కంపెనీతో

# రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

### - ఏఐలో యువతకు భారీగా అవకాశాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పెట్టుబడులు పెంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు స్టార్టప్‌ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్ కు చెందిన గోయస్ కంపెనీ ఆధ్వర్యంలో పనిచేసే హబ్ గోయస్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆ సంస్థ ప్రతినిధులతో


2లో..




## రాజధాని ఢిల్లీని

# వెనక్కి నెట్టిన హైదరాబాద్

### - జన సాంద్రతలో దూసుకెళ్తున్న నగరం- ప్రభుత్వానికి సవాల్‌గా మారుతున్న పట్టణీకరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ (అట్లాస్)-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు.

**- సవాల్‌గా మారుతున్న జన సాంద్రత..**

2లో..

## రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప

# స్టేట్ గురించి తెలియదు

- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజం
- కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్న మాజీ మంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని వ్యాఖ్య
- ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు అని సెటైర్లు వేశారు. కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడని రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ

2లో..

## రేషన్ కార్డు యజమాని మహిళే

### - కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొత్త రేషన్ కార్డుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జారీ చేసే కొత్త రేషన్ కార్డులకు యజమానులుగా గృహిణులను చేయనుంది. ఇప్పటికే రేషన్ కార్డు డిజైన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూశారని ఫైనలైజ్ కూడా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణలో రేషన్ కార్డులు మహిళ పేరుతో ఇవ్వబోతున్నట్టు సమాచారం.

2లో..

# శివయ్య భక్తులకు శుభవార్త

### - మహాశివరాత్రికి స్పెషల్ బస్సులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలకు మహాశివరాత్రి సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త వినిపించింది. శివరాత్రి పర్వదినాన శివయ్య భక్తులంతా ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్తుంటారు. శంకరున్ని దర్శించుకుని తరిస్తుంటారు. ఈ సందర్భంగా శివయ్య భక్తులకు మహాశివరాత్రి కానుకగా స్పెషల్ బస్సులు నడిపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో

2లో..

ప్రజాప్రశ్న



# వాదిస్తూనే వాలిపోయిన లాయర్

ఈ ఘటన హైకోర్టులోని తోటి న్యాయవాదులను, కేసు విచారణకు హాజరైన వారిని దిగ్భ్రాంతికి గురి చేసింది. గుండెపోటుకు గురైన న్యాయవాదిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. 21వ కోర్టు హాలులో న్యాయవాది వేణుగోపాలరావు ఒక కేసు విషయమై వాదనలు వినిపిస్తుండగా ఒక్కసారిగా నేలకొరిగారు. వెంటనే స్పందించిన న్యాయమూర్తి, తోటి న్యాయవాదులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. న్యాయవాది వేణుగోపాలరావు మృతికి సంతాపంగా 21వ కోర్టు హాలులో న్యాయమూర్తి విచారణను నిలిపివేశారు. మిగిలిన కోర్టు హాళ్లలో కూడా రెగ్యులర్ పిటిషన్ల విచారణను వాయిదా వేశారు.

# మృత్యుకుంభంగా మారిన మహా కుంభమేళా

జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసిందని, సామాన్యులకు కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని మమతా విమర్శించారు. కుంభమేళాలో సంపన్నులు రూ.1 లక్ష ఖర్చు చేసి టెంట్లు సొంతం చేసుకుంటున్నారని, కానీ పేదవాళ్లు అంత ఖర్చు చేయగలరా? అని ప్రశ్నించారు. తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని తెలిసినప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అని యోగి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఓ ప్రణాళిక లేకుండా ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మమతాబెనర్జీ ధ్వజమెత్తారు.

# జగన్ పై పోలీసు అధికారుల సంఘం ఆగ్రహం

ఎవరికీ సెల్యూట్ చేయబోమని స్పష్టం చేసింది. జగన తీరు చూస్తూంటే ఆయన చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించడం లేదని స్పష్టమవుతోందని అన్నారు. పోలీసులపై బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు అన్నారు. రిటైర్ అయిన తర్వాత కూడా బట్టలిప్పి తీసుకొచ్చి నిలబెడతామనడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పోలీసులంతా ఎనిమిది నెలల కిందట వైసీపీ ప్రభుత్వంలో విధులు నిర్వహించిన వారేనని గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలకు, వర్గ ద్వేషాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని జనకుల శ్రీనివాసరావు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిందని వ్యాఖ్యానించడం అత్యంత దురదృష్టకరమన్నారు. పోలీసులు సత్యానికి, చట్టానికి , ధర్మానికి, న్యాయానికి సంకేతాలు అయిన నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తారని స్పష్టం చేశారు.

**- జగన్ ఏమన్నారంటే.?**

జైల్లో వంశీని పరామర్శించిన తర్వాత బయట మీడియాతో మాట్లాడారు. పోలీసులను ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని ఎల్లకాలం టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉండదన్నారు. అన్యాయాలు చేసిన వారిని బట్టలూడదీసి నిలబెడతామన్నారు. ఎక్కడ ఉన్నా తీసుకువస్తామని స్పష్టం చేశారు జగన్. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూలిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ చోటా వీళ్లే కేసులు పెడుతున్నారు వీళ్లే బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇకనైనా పోలీసులు టిడిపి నాయకుల కోసం పనిచేయడం ఆపాలని టోపీపై ఉండే మూడు సింహాలకు సెల్యూట్ చేయాలని జగన్ సూచించారు.

**- ఓ సీఐ దురుసుగా ప్రవర్తించాడట..**

వంశీ అరెస్ట్ సమయంలో కూడా ఓ సిఐ చాలా దురుసుగా ప్రవర్తించాడట మరికొద్దిరోజుల్లో రిటైర్ అవుతున్నాను కాబట్టి మీరేం చేయలేరని అన్నాడట. ఇలాంటి పోలీసులకు చెబుతున్నా మీరు రిటైరయి సప్త సముద్రాల అవతల ఉన్నా తీసుకువస్తాం బట్టలు ఊడదీస్తాం అని వైఎస్ జగన్ హెచ్చరించారు. ప్రభుత్వం చేస్తున్న అన్యాయంలో భాగస్వాములు కావద్దు లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జగన్ హెచ్చరించారు. మీ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని పోలీసులకు సూచించారు. ఓవరాక్షన్ చేస్తే ఆ దేవుడు, ప్రజలే శిక్షిస్తారని జగన్ అన్నారు. ఈ మాటలు అవమానించేలా ఉన్నాయని పోలీసు అధికారుల సంఘం మండిపడింది. గతంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు పోలీసులపై టీడీపీ నేతలు చేసిన విమర్శలపై కూడా జనకుల శ్రీనివాసరావు స్పందించారు. అప్పట్లో ఆయన మీసం మెలెసి, తొడలు కూడా కొట్టేవారు.

# ఏంటా మాటలు? సమాజమే సిగ్గుపడేలా ఉన్నాయి

సామాజిక కట్టుబాట్లను గాలికి వదిలేసి నోటికొచ్చినట్లు మాట్లాడతారా అంటూ ప్రశ్నించింది. ఆయన “తల్లిదండ్రుల శృంగారంపై” చేసిన వ్యాఖ్యలు అతడి మెదడులో పాతుకుపోయిన మలినాన్ని బయట పెట్టయాని చెప్పింది. ఆ మాటలే అతడి వక్ర బుద్ధిని సూచిస్తున్నాయంటూ తెలిపింది. పాపులారిటీ కోసం సామాజిక విలువలను దాటి మాట్లాడేందుకు ఎవరికీ అనుమతి లేదని చెబుతూనే రణ్‌వీర్ అల్లాబాడియాను సూటిగా ఐదు ప్రశ్నలు అడిగింది.

- మేము నిన్ను ఎందుకు రక్షించాలి?
- సామాజిక విలువలు అంటే ఏమిటో, ఆ పరిమితులు ఏంటో మీకు తెలుసా?
- ఇది అసభ్యత కాకపోతే మరేమిటో మీరే చెప్పండి?
- మీపై దేశ వ్యాప్తంగా నమోదు అయిన ఎఫ్ఐఆర్‌లను మేము ఎందుకు కొట్టేయాలి?
- మీరు కోరినట్లుగా ఎఫ్ఐఆర్‌లను ఎందుకు క్లబ్ చేయాలి?

ముఖ్యంగా రణ్‌వీర్ అల్లాబాడియా మాట్లాడిన మాటల వల్ల మహిళలు, బాలికలు, తల్లిదండ్రులు.. ఇలా యావత్ సమాజం సిగ్గు పడేలా చేశాయని సుప్రీం కోర్టు వివరించింది. అల్లాబాడియాతో పాటు అతడి అనుచరులు సైతం నీచమైన స్థాయికి దిగజారారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాగే సమాజానికి కొన్ని విలువలు ఉంటాయని వాటిని ప్రతీ ఒక్కరూ కచ్చితంగా పాటించాలని తేల్చి చెప్పింది. విచారణ పూర్తయ్యే వరకు అతడికి రక్షణ కల్పించాలని మహారాష్ట్ర పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ విషయంలో రణ్‌వీర్ అల్లాబాడియాతో పాటు పోలీసులకు కొన్ని ఆదేశాలు జారీ చేసింది. అవేంటంటే.?

- రణ్‌వీర్ అల్లాబాడియాపై మరే పోలీస్ స్టేషన్‌లోనూ ఎఫ్ఐఆర్ నమోదు అయినా అరెస్ట్ చేయకూడదు.
- రణ్‌వీర్ అల్లాబాడియా తన పాస్‌పోర్టును మహారాష్ట్రలోని థానే పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేయాలి.
- కోర్టు అనుమతి లేకుండా దేశం దాటి వెళ్లకూడదు.
- రణ్‌వీర్ అల్లాబాడియాతో పాటు అతడి స్నేహితులు సైతం తదుపరి ఆదేశాలు వచ్చే వరకూ ఎలాంటి షోలో పాల్గొనకూడదు.
- అంతేకాకుండా రణ్‌వీర్ అల్లాబాడియాపై కేసులు నమోదు అయిన మహారాష్ట్ర, అస్సాం పపోలీ స్టేషన్ల పోలీసులకు సహకరించాలి.

# రేషన్ కార్డు యజమాని మహిళే

ఇప్పటి వరకు రేషన్ కార్డులో కుటుంబ యజమానిగా పురుషుల పేర్లు ఉండేవి. ఇప్పుడు దాన్ని పూర్తిగా మార్చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. కుటుంబంలో ఉన్న ఇల్లాలనే కుటుంబ యజమానిగా పేర్కోనుంది. కొత్త రేషన్ కార్డులు ఈసారి ఏటీఎం కార్డు మోడల్‌లో తీసుకువస్తున్నారు. ఇందులో ఓవైపు ముఖ్యమంత్రి ఫోటో మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో ఉంటుంది. మధ్యలో తెలంగాణ ప్రభుత్వ లోగో ఉంటుంది. వీటితోపాటు కుటుంబ యమజమాని ఫొటో కూడా ఉంటుంది. అయితే కుటుంబ యజమాని ఫొటో ఒకటి సరిపోతుందా లేకుంటే యావత్ కుటుంబం ఫొటో ఉంచాలా అనేది ఇంకా తేలాల్సి ఉంది. ప్రభుత్వం ఇచ్చే కొత్త రేషన్ స్మార్ట్ కార్డులో కార్డుదారుల వివరాలతోపాటు క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ కోడ్ స్కాన్ చేస్తే వారి పూర్తి వివరాలు వస్తాయి. అంతే కాకుండా ఆ కార్డు ఏ రేషన్ దుకాణానికి సంబంధించిందో కూడా తెలిసిపోతుంది. కార్డులు డూప్లికేషన్ లేకుండా, రేషన్ పక్కదారి పట్టకుండా ఉంటేందుకు ఇలా సమగ్ర సమాచారంతో స్మార్ కార్డులు తీసుకొస్తోంది తెలంగాణ ప్రభుత్వం. వచ్చే ఉగాది నాటికి కొత్త రేషన్ కార్డుదారులు రేషన్ తీసుకునేలా పంపిణీ వేగవంతం చేయాలని భావిస్తోంది ప్రభుత్వం. అందుకే పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇంకా రేషన్ కార్డు దరఖాస్తు చేయని వాళ్లు ఉంటే మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇది నిరంతర ప్రక్రియ అని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ కోడ్ ఉన్న జిల్లాలను మినహాయించి మిగతా జిల్లాల్లో అంటే ఉమ్మడి హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంపిణీ

# దళపతి ఇక దండయాత్రే

ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీలు, జిల్లా అధ్యక్షులతో పాటు పార్టీ నేతలందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జులు కూడా హాజరు కానున్నారు.

**- సిల్వర్ జూబ్లీ వేడుకలకు**

బీఆర్ఎస్ పార్టీ అంటే టీఆర్ఎస్ ఆవిర్భవించి ఇరవై ఐదేళ్లు కావస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలనుకుంటుంది. ఇందుకోసం ఈ సమావేశాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ ఇప్పటి వరకూ యర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే ఉన్నారు. ఆయన ఎన్నికలలో ఓటమి తర్వాత రెండు సార్లు మాత్రమే తెలంగాణ భవన్ కు వచ్చారు. నేతలతో సమావేశమయ్యారు. ఫిబ్రవరి నెలలో ఒకసారి వచ్చారు. జులైలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా మరొకసారి వచ్చారు. ఇక ఆరు నెలల నుంచి ఆయన హైదరాబాద్ కు కూడా రావడం మానేశారు. ఫామ్ హౌస్ లోనే ఉండి వ్యవసాయ పనులను చూసుకుంటున్నారు. ఎవరితోనైనా మాట్లాడాలనుకుంటే అక్కడకు పిలిపించుకుని మాట్లాడుతున్నారు. నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.

**- రిజల్ట్ తర్వాత**

పార్లమెంటు ఎన్నికల సమయంలో బయటకు వచ్చిన కేసీఆర్ రిజల్ట్ తర్వాత పూర్తిగా కనుమరుగై పోయారు. అంతా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, కూతురు కవితలు మాత్రమే పార్టీ కార్యక్రమాలను చూసుకుంటున్నారు. అయితే కేసీఆర్ వస్తేనే నేతల్లోనూ, కార్యకర్తల్లోనూ జోష్ మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్లిపోయినా తర్వాత ఎవరూ వెళ్లకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు. సుప్రీంకోర్టును ఆశ్రయించి కొంత ఆపగలిగారు. ఈ రకంగా ఇకపై ఎవరూ వెళ్లకుండా నిరోధించిన కేసీఆర్ ఇకపై జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని గులాబీ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**- నేతలకు దిశానిర్దేశం**

నేడు జరగనున్న కీలక సమావేశంలో పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏ విధంగా వచ్చింది? ఏ హామీలు ఇచ్చి ప్రజలను ఇప్పటి వరకూ మోసం చేసింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలపై అనర్హుల పేరిట ఏరివేసేకార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు రైతుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తూ నీటి వాటాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, చేస్తున్న అప్పులు తదితర అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులను కేసీఆర్ సమాయత్తం చేయనున్నారు. తాను కూడా తరచూ జిల్లాల పర్యటనలు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచేందుకు పాటుపడతానని చెప్పనున్నారు. దీంతో బాస్ కమ్ బ్యాక్ అంటూ గులాబీ పార్టీ క్యాడర్ నినదించే నేడు అతి కీలకమైనదిగా చెబుతున్నారు.

# ఏపీ విద్యార్థులకు గుడ్ న్యూస్

ఆ దిశగా మరో అడుగు ముందుకు వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు కీలక ఒప్పందం కుదుర్చుకుంది. జాతీయ విద్యా విధానం లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా సింఘానియా స్కూల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా, నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపడతారు. అందులో భాగంగా తొలుత తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, విద్యా నాణ్యత, సాంకేతిక అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాల అభివృద్ధికి చర్యలు చేపడతారు. ఆ రకంగా పాఠశాల నిర్వహణలో మార్పులు తీసుకువస్తారని మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఐదేళ్ల పాటు అమలు చేసే ఈ కార్యక్రమం ద్వారా లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నారా లోకేష్ వివరించారు. తిరుపతి తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడలకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరించనున్నట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఏపీ విద్యా రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేష్ తెలిపారు. ఇందుకోసం ఇప్పటి దాకా అమలు చేస్తున్న మూస విధానాలకు స్వస్తి చెప్పి విద్యార్థుల్లో క్రియేటివిటీ పెంచేలా కరిక్యులమ్‌లో మార్పులు చేస్తున్నట్లు వివరించారు. కాలేజీ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థికి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు నారా లోకేష్ తెలిపారు. మరోవైపు ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులను నైపుణ్యవంతంగా తయారు చేయడమే తమ లక్ష్యమని సింఘానియా గ్రూపు తెలిపింది. విద్యార్థుల కమ్యూనికేషన్ నైపణ్యాలను పెంచి, తద్వారా విద్య నాణ్యతను పెంచుతామని తెలిపింది.

# వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు

అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి కేసు విత్ డ్రా చేసుకునేలా చేశారన్న కేసులో అరెస్టు అయి రిమాండ్ లో వంశీని జగన్ పరామర్శించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

**- పట్టాభి రెచ్చగొట్టడం వల్లనే టీడీపీ ఆఫీసుపై దాడి**

గన్నవరంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి పట్టాబి వల్ల జరిగందన్నారు. పట్టాభి వైసీపీ ఆఫీసుపైకి దాడి చేయడానికి మనుషులతో బయలుదేరారని అన్నారు. పట్టాభి రెచ్చగొట్టడం వల్లనే టీడీపీ ఆఫీసుపై దాడి జరిగిందని వంశీని ఆయనే రెచ్చగొట్టారని జగన్ అన్నారు. ఆ దాడి కేసులో కేసు కావాలనే సత్యవర్ధన్ తో పెట్టించారని ఆరోపించారు. గన్నవరంలో దాడి జరిగింది కిడయాల సీతారామయ్య అనే వ్యక్తి బిల్డింగ్ పై అన్నారు. అయితే అందులో టీడీపీ ఆఫీసు ఉంది. టీడీపీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ ఈ కేసు పెట్టారు. అయినా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వయక్తి కావడంతో కేసు ఆయనతో పెట్టించారని కడియాల సీతారామయ్య ఎస్సీ, ఎస్టీ కనీసం బీసీ కాదని జగన్ ఆరోపించారు.

**- కేసులో అసలు వంశీ పేరు లేదు**

పోలీసులు పెట్టిన కేసులో వల్లభనేని వంశీ పేరే లేదని జగన్ స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వం రాగానే కేసును రీఓపెన్ చేశారని ఆరోపించారు. వంశీకి బెయిల్ రాకూడదని.. నెలల తరబడి జైల్లో ఉంచేలా కేసులు పెట్టారని ఆరోపించారు. కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని జగన్ ఆరోపించారు. పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు టోపీ మీదున్న మూడు సింహాలకు సెల్యూట్ చేయాలన్నారు. చంద్రబాబుకు సెల్యూట్ చేయవద్దని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చాక తప్పు చేసిన ఏ ఒక్క అధికారినీ వదిలి పెట్టబోమన్నారు.

**- మేము వచ్చాక తప్పు చేసిన అధికారుల బట్టలూడదీస్తాం**

తప్పు చేసిన వారు సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్ అయినా బట్టలూడదీసి నిలబెడతామని జగన్ హెచ్చరించారు. ప్రజలు, దేవుడు శిక్షించే రోజు దగ్గరలోనే ఉందన్నారు. వైసీపీ ఆఫీసు వద్దకు కొడాలి నాని సహా చాలా మంది సీనియర్ నేతలు వచ్చారు. కార్యకర్తలను పోలీసులు కంట్రోల్ చేయకపోవడంతో వారు జగన్ మీడియాతో మాట్లాడుతున్న ప్రాంతానికి వచ్చారు. మాట్లాడుతున్న సమయంలో నినాదాలు చేస్తూ ఆటంకం కలిగించారు.

# బ్రెజిల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో ఈ సమావేశం జరిగింది. మీటింగ్ అనంతరం టీ హబ్ సీఈవో సుజిత్ జాగిర్దార్, గోయస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ప్రెడెరికో లైరా నెట్టో ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనాకు వచ్చారు.?

ప్రధానంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై టీ-హబ్, హబ్ గోయస్ కలిసి పని చేస్తాయని.. రెండు దేశాల స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుందని వెల్లడించారు.

# రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు

పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదని దుయ్యబట్టారు. 35 సార్లుఢిల్లీ విమానం ఎక్కారు 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు రేపో మాపో మహిళల పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహిళలు స్కూటీలు ఏమైనయ్ అని ప్రశ్నించాలని స్కూటీలు లేవు కానీ లూటీ మాత్రం బాగా నడుస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదని సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చానన్నారు. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు.అలానే ఈ పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 లాంటి ఏవి అమలు చేయలేదన్నారు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదని రైతుబంధు కూడా రాలేదని చెప్పారు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నామని గత పదేండ్లలో మోటార్లు కాలలేదు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదని విమర్శలు గుప్పించారు

# శివయ్య భక్తులకు శుభవార్త

టీజీఎస్ ఆర్టీసీ అధికారులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో శివరాత్రికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసుల ఏర్పాట్లపై చర్చించారు. మహా శివరాత్రి సందర్భంగా తెలంగాణ భక్తులు ఎక్కువగా వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్తుంటారు. దీంతో ఆయా పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సులు నడిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలిచ్చారు. గతేడాది కంటే ఈ సంవత్సరం దేవాలయాలకు భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉందని అవసరానికి తగ్గట్టుగా అదనపు బస్సులు నడిపేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. బస్‌స్టాండ్‌ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా రద్దీకి తగ్గట్టుగా సర్వీసులను పెంచాలని, అందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఈడీ మునిశేఖర్, సీటీఎం శ్రీధర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే మహాశివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన, తెలంగాణలోని ప్రముఖ శైవక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 25, 26, 27వ తేదీన ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. కాగా ఈ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు కూడా ఆది శ్రీనివాస్ ఆహ్వానం అందించారు.

# రాజధాని ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా అదే సమయంలో అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మ్మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ నంబర్ వన్

విభాగాలను బలోపేతం చేయాలి. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు నేరం జరగకుండా, సైబర్ నేరాలు జరగకుండా నిరోధించగలగాలి. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను నిరోదించాలి. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా మార్చుతాం.గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించాం. వీటి ఏర్పాటుతో సేవలు అందిస్తున్నడీజీపీ, సైబర్ బ్యూరో డైరెక్టర్‌ని అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు టీజీ – సీఎస్బీ బృందానికి అభినందనలు. మన రాష్ట్రాన్ని సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు అంతా కలిసి పనిచేద్దామని’ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈజీ మనీ కోసం చూడకుండా సొంతంగా కష్టపడి డబ్బులు సంపాదించుకుంటే లోన్ యాప్స్ సమస్యలు తీరతాయని సూచించారు. నగదు ప్రైజ్, కోట్ల లాటరీ అని మెస్సేజ్‌లు వస్తే అలాంటి లింక్స్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని ప్రజలకు సూచించారు.

# మెడిసిటీ హాస్పటల్‌లో అవగాహన సదస్సు




**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఈవో మాట్లాడుతూ మేడ్చల్ మండలంలోని వివిధ గ్రామాలలో మెడిసిటీ క్లినిక్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

అంతేకాకుండా ఆసుపత్రిలో ఉచితంగా సాధారణ శస్త్ర చికిత్స, ఎముకలు, కీళ్ళ శస్త్ర చికిత్స, కంటి శస్త్ర చికిత్స, చెవి, ముక్కు, గొంతు వంటి వాటికి ఉచితంగా వైద్యం అందించి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ లిలిష్ మార్చంట్, ఏజీఎం పూర్ణ, అధ్యక్షులు శివరామకృష్ణ, ట్రస్ట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవి, వెంకటేష్ గౌడ్, క్లినిక్ ఇంచార్జ్ వెంకట్రావు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు

## ఆరుగురి హత్య కేసులో

# నిందితుడికి జీవిత ఖైదు

**- జిల్లా కోర్టు సంచలన తీర్పు**

**నిజమాబాద్** ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేసిన సీరియల్ కిల్లర్ ప్రశాంత్ కు జిల్లా జడ్జి జస్టిస్ సునీత కుంచాల జీవిత ఖైదు విధించారుర. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరుస హత్యల ఘటనపై తీర్పు వెలువడింది. ప్రధాన నిందితుడు ప్రశాంత్ తో పాటు సహకరించిన తల్లి కి సైతం యావజ్జీవ శిక్ష విధించారు.

### నగరంలో ఇసుకు మాఫియా
# గుట్టు రట్టు

**హైదరాబాద్** నగరంలో ఇసుక అక్రమ రవాణా మాఫియా గుట్టు నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేసారు. అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ ఆదేశాల నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంలోని తాడ్బంద్ తో పాటు పలు చోట్ల ఇసుక అమకాల కేంద్రాలపై దాడులు చేసారు. ఇసుక డంపింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు జరిపారు. వారికి ఉన్న అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించారు. రూ 10వేలకు లభించే లారీ ఇసుక నిర్మాణ దారుడుకి రూ 50వేలకు అమ్ముతున్న వైనం బయటపడింది. సరైన వే బిల్లులు, పత్రాలు లేకుండా అమ్ముతున్న మాఫియా ను గుర్తించారు. ఎటువంటి అనుమతులు లేకుండా డంపింగ్ యార్డుల ఏర్పాటు చేస్తే , చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి :** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 6వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో



స్వామివారిని మేల్కొలిపి ఉదయం 7 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు.

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
### - జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



**తిరుపతి :** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు,నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్న కడప రేణిగుంట , తిరుపతి మదనపల్లి , రేణిగుంట నాయుడుపేట ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4 లేన్ల రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిసూచించారు.భూసేకరణ పెండింగ్ అవార్డులు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని పనులు పూర్తి కావాలని అన్నారు. రైల్వే లైన్ లో భాగంగా భూ సేకరణకు సంబంధించిన పనులును సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీఐఐసీ జెడ్ ఎం విజమ్ భరత్ రెడ్డి, నేషనల్ హైవే పి డి లు తిరుపతి వెంకటేష్,నెల్లూరు ఎంకే చౌదరి, చెన్నై రవీంద్రరావు, డెప్యూటీ తాసిల్దార్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలలో రాళ్లు ఏర్పడే ఆహార పదార్థాలు

### - మన ఆహార అలవాట్లతోనే అనారోగ్య సమస్యలు - నోటికి ఎంత రుచో.. ఆరోగ్యానికి అంత హానికరం ?

మనం తినే ఆహారం, తగినంత నీళ్లు తాగకపోవడం, మారిన జీవన శైలి వంటివి కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటానికి కారణం అవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఈ సమస్యతో బాధపడుతున్నవారి సంఖ్య పెరిగిపోతూ ఉంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం, అవి జారిపోయి మూత్రనాళం మధ్యలో చిక్కుకోవడంతో విపరీతమైన నడుము నొప్పితో, ఇతర సమస్యలతో చాలా మంది ఇబ్బందిపడుతున్నారు. అయితే ఎనిమిది రకాల ఆహారంతో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలు పెరుగుతాయని అందువల్ల బాధితులు వాటికి దూరంగా ఉంటే ప్రయోజనమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

#### ఆక్సలేట్లు ఎక్కువగా ఉండే ఫుడ్...

ఆక్సలేట్లుగా పిలిచే రసాయన సమ్మేళనాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే అది కిడ్నీల్లో కాల్షియంతో కలసి, కాల్షియం ఆక్సలేట్ రాళ్లుగా ఏర్పడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. పాలకూర, బీట్ రూట్, చిలగడ దుంప, వాల్ నట్స్, చాకోలెట్ వంటి వాటిలో ఆక్సలేట్లు ఎక్కువగా ఉంటాయని వివరిస్తున్నారు. అలాగని వీటిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని పరిమిత స్థాయిలో తీసుకుంటే మేలు అని పేర్కొంటున్నారు.

#### ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం..

మనం పరిమితికి మించి ఉప్పు తీసుకుంటే శరీరం నుంచి కాల్షియం బయటికి పోతుందని, ఈ క్రమంలో మూత్రం ద్వారా కాల్షియం బయటికి వెళ్లే క్రమంలో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్, సోడియం ఎక్కువగా ఉండే స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లలో ఉప్పు చాలా ఎక్కువగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు.

#### మాంసాహార ప్రొటీన్లు..

విపరీతంగా మాంసాహారం అంటే మటన్, చికెన్, గుడ్లు, చేపలు వంటివి తినేవారిలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేగాక మాంసంలోని ప్రొటీన్లు శరీరంలో నుంచి కాల్షియం బయటికి వెళ్లేందుకు కారణం అవుతాయని వివరిస్తున్నారు. ఈ రెండూ కలసి కిడ్నీల్లో రాళ్లు ఏర్పడేందుకు దారితీస్తాయని పేర్కొంటున్నారు. అయితే పరిమిత స్థాయిలో మాంసం తీసుకోవడం, తగినన్ని నీళ్లు తాగడం ద్వారా కొంత ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

#### చక్కెర అతిగా ఉన్న ఆహారం, పానీయాలు..

చక్కెర చాలా ఎక్కువగా ఉండే కూల్ డ్రింకులు, సోడాలు, ఇతర పానీయాలు, స్వీట్లు వంటివి కూడా కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. అందువల్ల చక్కెర స్థాయి తక్కువగా ఉండే పానీయాలు మంచివని సూచిస్తున్నారు.

#### ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్

ప్యూరిన్లుగా పిలిచే రసాయన సమ్మేళనాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగిపోయి, కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆర్గాన్ మీట్, సముద్ర ఉత్పత్తులు, సార్డైన్స్ చేపలు వంటివాటిలో ప్యూరిన్లు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.

#### పాలు, పాల పదార్థాలు..

మనం రెగ్యులర్ గా తీసుకునే పాలు, పాల పదార్థాల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. మన శరీరానికి కాల్షియం అత్యంత ఆవశ్యకమైనదే అయినా కొందరిలో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడేందుకు దారి తీస్తుంది. అందువల్ల తగిన మోతాదులో పాలు, పాల పదార్థాలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

#### కెఫీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు

కాఫీలు, టీ, ఎనర్జీ డ్రింక్స్ వంటి వాటిలో కెఫీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని పరిమితికి మించి తీసుకుంటే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కెఫీన్ కు డైయూరిటిక్ లక్షణం ఉంటుంది. అంటే విపరీతంగా మూత్రం వస్తుంటుంది. ఇది శరీరంలో డీహైడ్రేషన్ పరిస్థితికి కారణమై రాళ్లు ఏర్పడుతాయి.

#### ఆల్కాహాలిక్ డ్రింక్స్...

ఆల్కహాల్ కూడా డైయూరిటిక్ లక్షణం ఉన్నదే. అంతేగాకుండా



శరీరం నుంచి కాల్షియంను బయటికి పంపేందుకు కారణం అవుతుంది. ఈ రెండు అంశాలు కలిసి కిడ్నీలపై ప్రభావం చూపుతాయని, తద్వారా రాళ్లు ఏర్పడతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

#### ఈ అంశాలను గుర్తుంచుకోండి...

పైన చెప్పిన ఆహార పదార్థాలు కిడ్నీల్లో రాళ్లు ఏర్పడేందుకు దారితీసే అవకాశం ఉన్నా వాటిని తీసుకోవడం ఆపవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పరిమిత స్థాయిలో తీసుకోవడం మంచిదని, అన్ని రకాల పోషకాలు అందుతాయని వివరిస్తున్నారు. అంతేకాదు కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రత్యేక లక్షణం కొంత మందిలో ఎక్కువగా ఉంటుందని అలాంటి వారు మాత్రం ఈ ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## రేషన్ దుకాణాల్లో సరుకులు,
# అంగట్లో సర్టిఫికెట్లు

- నకిలీ దృవపత్రాలు సృష్టించే ముఠా గుట్టు రట్టు
- కష్టపడితే విద్యార్హత, కరెన్సీ నోట్లుకు కూడా దృవపత్రాలు లభ్యం
- ఫెలైయ్యవా బాబు, నాతో ఫాలోఅవ్వు
- డ్రప్రట్స్ జాబ్ సీకర్స్ లక్ష్యంగా దందా చేస్తున్న ముఠా
- రేషన్ దుకాణాల్లో సరుకులు, అంగట్లో సర్టిఫికెట్లు
- కాయ్ రాజా కాయ్ అంటున్న నకిలీ సర్టిఫికెట్ల ముఠా





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో సరస్వతి కుసుమాలను కాల రాస్తున్న కెటుగాండ్లు. విద్యవంతులను వదలని నకిలీ దృవపత్రాలు. ముఖ్యంగా జీవనోపాధికి ప్రస్తుత సమాజంలో విద్య అర్హత కీలకంగా మారిన విద్య అర్హత, దాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ దృవపత్రాలు సృష్టించే ముఠాను అదుపులోకి తీసుకున్న టాస్కోర్స్ పోలీసులు.నకిలీ విద్యార్హత పత్రాలు సృష్టించి విక్రయిస్తున్న ఐదుగురు సభ్యులు గల ముఠాను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ డిసిపి సుదీంద్రబాబు తెలిపారు.మంగళవారం స్థానిక డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.నిజామాబాద్ కు చెందిన వాజహత్ అనే వ్యక్తి ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ విద్యార్హత పత్రాలతో దొరికాడని,అతన్ని విచారించగా ఆయన కొందరి పేర్లు చెప్పాడని,ఆ వివరాల ఆధారంగా విచారిస్తే మరికొంత సమాచారం తెలిసిందని ఆయన పేర్కొన్నారు.అయితే వజాహత్ అలీ పోలీసులకు దొరికాడని,పోలీసులు తమపై నిఘా పెట్టారని నిందితులు సర్టిఫికెట్లు మాయం చేసి పారిపోదాం అనుకున్నారని,అందుకోసం రైల్వే స్టేషన్ కు దగ్గరలోని పరేడ్ గ్రౌండ్ లో కలుసుకున్నారనే విశ్వసనీయ సమాచారంతో తమ సిబ్బంది ఆ ఐదుగురు నిందితులను పట్టుకున్నామని ఆయన తెలిపారు. నిందితులను విచారించగా ఆసక్తికర విషయాలు తెలిసాయని ఆయన పేర్కొన్నారు.2016లో మలక్ పేటకు చెందిన హబీబ్ అనే వ్యక్తి ఫ్లై అబ్రాడ్ కన్సల్టెన్సీ స్థాపించాడని,నాటి నుండి ఇతను 4ఫేక్ సర్టిఫికెట్ల తయారు చేసిన కేసుల్లో నిందితుడుగా ఉన్నాడని,సర్టిఫికెట్లు అవసరమైన వారిని గుర్తించేందుకు ఇతను రజియుల్లా ఖాన్ అనే వ్యక్తిని తనకు ఏజెంట్ గా నియమించుకున్నాడని,అతను కూడా తనకు సబ్ ఏజెంట్ లను పెట్టుకున్నాడని తెలిపారు.డ్రాప్ ఔట్స్,జాబ్ సీకర్స్ తదితరులకు సర్టిఫికెట్లు ఇప్పిస్తు ఈ దందా కొనసాగిస్తున్నారని,తెలంగాణ యూనివర్శిటీ,ఆంధ్ర యూనివర్సిటీ,అన్నా యూనివర్సిటీల పేర్లతో నఖిలి సర్టిఫికెట్ లు అమ్ముతున్నారని,ఒక్కో సర్టిఫికెట్ కు సుమారు లక్షా 50వేలు తీసుకుంటున్నారని తెలిపారు.కాగా ఉత్తర్ ప్రదేశ్ కి చెందిన సునీల్ తివారీ,రాహుల్ అనే వ్యక్తులు వీరికి సర్టిఫికెట్లు తయారు చేసి కొరియర్ ద్వారా పంపిస్తున్నారని,నిందితుల నుండి దాదాపు104నకిలీ విద్యార్హత పత్రాలు స్వాదీనం చేసుకున్నామని డిసిపి తెలిపారు.ప్రజలు ఇలాంటి నకిలీ పత్రాలు పొందేందుకు ప్రయత్నించవద్దని తెలిపారు.ఈ కేసులో 11మంది నకిలీ పత్రాలు పొందారని,వాళ్ళందరినీ త్వరలోనే పిలిచి విచారిస్తామని,నిందితుల ఫోన్లో సర్టిఫికెట్ లకు సంబంధించి కొన్ని సాఫ్ట్ కాపీలు ఉన్నాయని,వాళ్ళని కూడా గుర్తించి విచారిస్తామని,ఈ కేసులో వజాహత్ తో కలిపి మొత్తం ఆరుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు డిసిపి తెలిపారు.

### ఆస్పరి పోలీసు స్టేషన్‌ను
## ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**కరకర్నూలు** కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం అస్పరి పోలీసు స్టేషనవ్ ను తనిఖీ చేసారు.నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్ధులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సిఐ డి. మస్తాన్ వలి , ఆస్పరి ఎస్సై నరసింహులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఏసీబీ వలలో సిఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు




**నారాయణ పేట** మక్తల్ పోలీసు స్టేషన్ లో లంచం తీసుకుంటూ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిపోయాడు. నేపధ్యంలో మక్తల్ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ సోదాలు జరిపింది. బాధితుడినుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా సీఐ చంద్రశేఖర్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఐతో పాటు కానిస్టేబుళు శివరెడ్డి, నరసింహ కూడా ఉన్నట్లు సమాచారం

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డి కి. వేసి గెలిపించాలని

మంత్రి శ్రీధర్ బాబు విన్నపం



**మంథని (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మంథని నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు కోఆర్డినేటర్ ఐత ప్రకాష్ రెడ్డి మంథని మండల పరిధిలోని సూర్యయ్యపల్లె గ్రామంలోని మేరీ మీడియట్రిక్స్ హైస్కూల్ అలోక్ పబ్లిక్ హై స్కూల్ కు సంబందించిన ఓటు పట్టభద్రులను కలిసి. మంత్రి సూచించిన విధంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీతోనే తగిన న్యాయం జరుగుతుందని వారికి వివరించడం జరిగింది. తదనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆల్ఫోర్ వూట్కూరి నరేందర్ రెడ్డి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి సీరియల్ నంబర్ 2 పై 1 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్,తెలంగాణ ఎలక్ట్రిసిటీ మెంబెర్ శేశిభూషణ్ కాచే, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు, జిల్లా కార్యదర్శి కుదుదుల వెంకన్న,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్, సూరయ్యపల్లి మాజీ సర్పంచ్ మంథని కర్ణకృష్ణ, ఆర్ల జ్ఞాని, ఆర్ల భానుచందర్ సూరయ్యపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల నాగేష్, ఆర్ల కార్తీక్, ఆర్ల సాయి కిరణ్, ఆర్ల క్రాంతి మిగితా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఉద్యమకారులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చలే

- ఉద్యమకారుల ఫోరం నాయకులు కాసిపేట సాంబయ్య, మంథని విజయ్ కుమార్, బండారి సుధాకర్



**మంథని( ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఉద్యమకారులకు శాసనసభ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనన్న ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం నాయకులు ముఖ్యమంత్రికి ఈ విషయమై పోస్ట్ కార్డులు పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో భాగంగా 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, ఉచిత రైల్వే బస్సు పాసులు, నిన్ను నిర్మించుకోవడానికి 10 లక్షల రూపాయలు వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. లేని పక్షంలో రాష్ట్ర అధ్యక్షుడు తీసుకోబోయే నిర్ణయాలకు అనుగుణంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఆరోజు ఉద్యమకారులు ఎన్నో త్యాగాలకు సిద్ధమైన అందువల్లే రాష్ట్ర ఏర్పాటు జరిగిందని వారు సందర్భంగా గుర్తు చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్, మంథని, ముత్తారం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, బండారి సుధాకర్, జిల్లా అధ్యక్షుడు గుర్రం దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మబ్బు ఓదెమ్మ, ఫోరం నాయకులు గోగుల రాజిరెడ్డి, మల్యాల శంకర్, మిర్యాల రామ్ రెడ్డి లు పేర్కొన్నారు.

## కొండమ్మ కుటుంబానికి అండగా ఉంటాము:కమిషనర్ పులి శ్రీనివాసులు





**గుంటూరు (ప్రశ్న న్యూస్)** ఉదయమే విధులు నిర్వహించే ప్రజారోగ్య కార్మికులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మంగళవారం విధి నిర్వహణలో కారు ప్రమాదంలో మృతి చెందిన కార్మికురాలు జి.కొండమ్మ కుటుంబానికి నగరపాలక సంస్థ తరుపున పూర్తి అండగా ఉంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ప్రమాదంలో మృతి చెందిన కొండమ్మ మృతదేహాన్ని కమిషనర్ ఆదేశాల మేరకు సిఎంఓహెచ్ డాక్టర్ పి.జె.అమృతం, ప్రజారోగ్య అధికారులు ప్రభుత్వ వైద్యశాలలో పరిశీలించి, కుటుంబసభ్యులలి సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికురాలు జి.కొండమ్మ తమ రోజువారీ విధుల్లో భాగంగా మంగళవారం లాంచెస్టర్ రోడ్ స్వీపింగ్ చేస్తుండగా కార్ డీకొని మృతి చెందడం బాదకరమన్నారు. కొండమ్మ మృతికి నగరపాలక సంస్థ నుండి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి అందాల్సిన మట్టి ఖర్చులు, ఇన్సూరెన్స్ వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించామన్నారు.

## ఆలపాటి రాజాకి మద్దతు తెలిపిన నక్కా ఆనందబాబు



**చుండూరు (ప్రశ్న న్యూస్)** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం చుండూరు మండలం లో ని చినపరిమి జిల్లా పరిషత్ హై స్కూల్, మండూరు జిల్లా పరిషత్ హై స్కూల్, మోదుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లోని ఉపాధ్యాయులను కలిసి ఆలపాటి రాజా కి పట్టభద్రుల ఎన్నికలలో తమ మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.అలాగే చుండూరు,మోదుకూరు గ్రామాలలో జరుగుతున్న అంగన్వాడీ ట్రైనింగ్ సెషన్ ల లో పాల్గొని అంగన్వాడీ టీచర్ లను గ్రాడ్యుయేట్ ఓటు ను ఆలపాటి రాజా కి వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.

# నిర్దేశిత పనులను ప్రతి ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించాలి.

- వైద్య శాఖలో ప్రతి కార్యక్రమం పై అవగాహనతో అమలు చేయాలి
- పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించాలి
- పి.ఏ.సి.ఎస్ వద్ద యూరియా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి
- ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన.
- జిల్లా కలెక్టరు కోయ శ్రీహర్ష





**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపెల్లి జిల్లా పరిధిలోని ర్దేశిత పనులను మండలాల్లో ప్రతి అధికారి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఓదెల మండలం కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూర్, నాంసాని పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పోత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ సహకార సంఘం, ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ ,ఎంపిడిఓ , తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని అన్నారు. వైద్యశాఖ పరిధిలో చేపట్టే ప్రతి కార్యక్రమం పై ఆశా లకు సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ మహిళలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పోషక లోపంతో ఉన్న విద్యార్థులను మానిటర్ చేస్తూ వారి ఎదుగుదలకు కృషి చేయాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పరీక్షల నిర్వహించి ఆసుపత్రికి రిఫర్ అయిన పిల్లల ఆరోగ్య పరిస్థితు లను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠశాలల తనీఖీలలో కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంజూరు చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. నాంసానిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వరద నీరు నిలవకుండా ముందు ప్లాట్ఫారం నిర్మించాలని, పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డయాస్ నిర్మాణం, ఇతర మరమత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఓదెల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రెండు అదనపు తరగతి గదులు, అవసరమైన టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఓదెల ఎంపీడీవో కార్యాలయంలో త్రాగునీటి సరఫరా అధికారులతో కలెక్టర్ సమీక్షించి రాబోయే వేసవి కాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, పోత్కపల్లి వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే ఇండెంట్ పెట్టి జిల్లా నుంచి తెచ్చుకోవాలని, రైతులకు యూరియా గురించి ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని, ఈ– పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ సునీత,ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ రమేష్, ఏ ఈ పి ఆర్ జగదీష్, మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సంజనేష్ కుమార్ , ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు వేల మంది విద్యార్థుకు కంటి అద్దాలు పంపిణీ

- బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు కళ్లజోళ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**బాపట్ల(ప్రశ్న న్యూస్)** పాఠశాల విద్యార్థులు దృష్టి లోపాలు రాకుండా చిన్నప్పటి నుండి పౌష్టిక హారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని ఆయన సూచించారు. రక్తహీనతను తగ్గించడానికి ఐరన్ మాత్రలను విద్యార్థులు తీసుకోవాలని ఆయన చెప్పారు. పాఠశాల విద్యార్థులు చదువు కునేటప్పుడు సరైన వెలుతురు ఉన్నచోట కూర్చుని చదువుకోవాలని అన్నారు. ప్రతిరోజు నిద్రలేచిన వెంటనే విద్యార్థులు కళ్ళు శుభ్రం చేసుకోవాలని ఆయన అన్నారు. దానితో పాటు కంటికి సంబంధించిన ఎక్సైజ్ లను కూడా విద్యార్థు లు తప్పకుండా చేయాలని ఆయన చెప్పారు. పాఠశాల విద్యార్థులు మొబైల్స్ చూడడం టీవీలు చూడడం తగ్గించుకొని ఆటలాడుకోవాలని ఆయన చెప్పారు. పిల్లలు చదువు కునేటప్పుడు తలనొప్పికి గురివ్వడం సక్రంగా చూడలేక పోవడం వంటి లక్షణాలను తల్లిదండ్రు లు వెంటనే గుర్తించి వారికి అవసరమైన కంటి వైద్య పరీక్షలు చేయించాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 3వేల మంది విద్యార్థుకు కంటి అద్దాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం 7 లక్షల50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులు ఈ కంటి అద్దాలను తీసుకొని చక్కగా చదువుకొని మంచి మార్కులను సాధించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు అమర్చి పుస్తకాన్ని చదివించి చూశారు. కంటి అద్దాలు తీసుకున్న తర్వాత విద్యార్థులకు చదువుకోవటం ఎట్లా ఉందని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దానికి విద్యార్థులు స్పందిస్తూ అద్దాలు పెట్టుకున్న తర్వాత చక్కగా చదువు కుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తహసిల్దార్ సలోమి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజశ్రీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు జానజ్యోతి సర్టిఫికెట్ కోర్స్

- నూట ఇరవై రోజుల శిక్షణ



**బాపట్ల (ప్రశ్న న్యూస్)** పిల్లల్లో సమగ్ర శిశు ఆభి వృద్ధికి అంగన్వాడీ టీచర్స్ సమర్థ వంతగా కృషి చేయాలని బాపట్ల విద్యాశాఖాదికారి ఎస్. పురుషోత్తం కోరారు. ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ హైస్కూల్ నందు వారం రోజుల పాటు అంగన్వాడీ టీచర్ల కు జరిగే 120 రోజుల జానజ్యోతి సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభ కార్యక్రమం లో ఆయన ముఖ్య అధితి పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీలో ఆటల ఆధారిత అబ్యాసన మాడుల్స్ లోని ఈ.సి.సి.ఈ మరియు జాతీయ విద్యా విధానాలు గురించి వివరిస్తూ పిల్లల్లో ప్రారంభ సంవత్సరాల్లో మెదడు అభివృద్ధి మరియు అబ్యాసన,సమగ్ర అభివృద్ధి పిల్లలకు అనుకూలమైన ఆసక్తిని కలిగించే అబ్యాసన సామాగ్రి రూపకల్పన, పాఠశాల సంసిద్దత లను గురించి వివరిం చారు. ఎనిమిది ఎళ్ళు వచ్చే వరకు వారి సంరక్షణ విద్యా అంటే సంతోషకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం వారికి అ%శీ%దివ్వాలని సూచించారు.విద్య అంటే సానుకూలంగా ఉత్తేజ పరిచే అబ్యాసన అనుభవాలను అందిచడం అన్నారు.పిల్లల్లో శారీరక అభివృద్ధి నైతిక అభివృద్ధి,మేధాభివృద్ధి, భాష అక్షరాస్యత సౌందర్యాత్మక సంస్కృతిక అభివృద్ధి పాఠ్య ప్రణాళిక పెంపుదల ఆవశ్యం అన్నారు. ఎన్.ఈ.పి.నిపుణ్ భారత్, ఎన్.సి.ఇ.ఎస్ వంటి వాటిని వివరిస్తూ ఇ సి సి ఇ పై దుష్టి సారించాలన్నారు. బాపట్ల ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ లక్ష్మి పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బాపట్ల మండలం విద్యా శాఖ అదికారులు శ్రీరాముల నిరంజన్,దేవరకొండ ప్రసాదరావు,కోర్సు శిక్షకులు ప్రసాదరావు తది తరులు పాల్గొన్నారు.

## బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- బాపట్ల టౌన్ సీఐ రాంబాబు





**బాపట్ల(ప్రశ్న న్యూస్)** బాపట్ల జిల్లా ఎస్పీ తుషారి డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాల లో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థిని లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ర్యాగింగ్ పై పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు, అదేవిదంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు పూర్తి అవగాహన కలిగించారు. మార్చిలో పదోవ తరగతి, ఇంటర్ వారికి పరీక్షలు ఉన్నందున ప్రతి ఒక్కరు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సై చంద్రవతి,కళాశాల ప్రిన్సిపాల్ భవాని దేవి, లెక్చరర్ విజయలక్ష్మి, లాయర్ శిరీష, కౌన్సిలర్ బేబీ, సుకన్య, చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ రేణుక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సేంట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థి కి సివి రామన్ అవార్డ్



**ఖాజీపేట్ (ప్రశ్న న్యూస్)** సేంట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ హైస్కూల్ లో మూడవ తరగతి చదువుతున్న జాజ్లాన్ ఖాన్ కు సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన 32వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు ను గత ఆదివారం హైదరాబాద్ లోని కళా తోరణం లో సినీ నటుడు రావు రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన జాజ్లాన్ ఖాన్ ను క్లాస్ టీచర్, స్కూల్ యాజమాన్యం, తోటి విద్యార్థులు అభినందించారు. జాజ్లాన్ ఖాన్ తల్లి సేంట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ హైస్కూల్ లో టీచర్, తండ్రి జర్నలిస్ట్ గా పని చేస్తున్నారు.



## రజనీకాంత్ 'కూలీ'లో బుట్ట బొమ్మ స్పెషల్ సాంగ్.!

సూపర్ స్టార్ రజనీకాంత్ తన ఆప్‌కమింగ్ సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే జైలర్ 2 అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తలైవా మరోవైపు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహిర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కదుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో, సాంగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పాట కోసం బుట్ట బొమ్మ పూజా హెగ్డేను తీసుకోబోతున్నట్లు తమిళ చిత్ర సీమలో వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు పూజా హెగ్డే ప్రస్తుతం దళపతి విజయ్‌తో కలిసి జన నాయగన్ అనే చిత్రంలో నటిస్తుంది.

# మహర్దశ మొదలైంది..

## *బంపర్ ఆఫర్ కొట్టేసిన భాగ్యశ్రీ బోర్సే*



ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి.%ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్నది భాగ్యశ్రీబోర్సే. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. రామ్ పోతినేని హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేం మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీనే కథానాయిక. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న 'కింగ్‌డమ్'లోనూ భాగ్యశ్రీనే హీరోయిన్. ఈ లైనప్‌ని బట్టి చూస్తుంటే.. ఈ ముద్దుగుమ్మకు మహర్దశ మొదలైందనిపిస్తుంది.

## 'ఛావా' సినిమా..

### థియేటర్‌లోకి గుర్రంపై వచ్చిన అభిమాని..



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. వాలంటైన్స్ డే కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.145 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా చూడడానికి ఒక అభిమాని థియేటర్‌లోకి ఏకంగా గుర్రంపై వచ్చాడు. శంభాజీ గెటప్‌లో వచ్చిన అతడిని చూసిన ప్రేక్షకులు జై శంభాజీ మహారాజ్ (%ఝఎఎ్ష్ముయిఱ మీఖ్ష్ముతీఖుయ%) అంటూ నినాదాలు చేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. మహరాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడుకు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది.

## అల్లు అర్జున్‌తో రొమాన్స్ చేయనున్న

# దేవర బ్యూటీ జాన్వీ కపూర్..!




అల్లు అర్జున్‌కు గతేడాది బాగానే కలిసి వచ్చింది. ఐకాన్ స్టార్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. రూ.2వేలకోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది.చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించినా.. జాన్వీ పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేదని వార్తలు వచ్చాయి. దేవర మూవీ రెండు భాగాలుగా తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. సెకండ్ పార్ట్‌లోనైనా జాన్వీ పాత్రకు న్యాయం చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం తెలుగులోనే 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ ఓ మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్నది. అయితే, నాని హీరోగా నటిస్తున్న ఓ సినిమాలోనూ జాన్వీ కపూర్‌ని తీసుకున్నారని వార్తలు వచ్చినా అందులో నిజం లేదని తేలిపోయింది. తాజాగా వస్తున్న వార్తల నేపథ్యంలో అల్లు అర్జున్, అట్లీ సినిమాలో జాన్వీని హీరోయిన్‌గా తీసుకుంటే తెలుగులో మూడో చిత్రం కానున్నది. ప్రస్తుతం జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో 'పరమ సుందరి' మూవీలో నటిస్తున్నది. సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా కనిపించనున్నాడు. ఈ మూవీ ఈ ఏడాది జూలైలో విడుదల కానున్నది. తుషార్ జలోటా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

## విశ్వనాథుడి సేవలో

# విజయ్ దేవరకొండ

అగ్ర నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల మహాకుంభమేళాలో పాల్గొని పవిత్రస్నానమాచరించారు. అనంతరం కుటుంబ సమేతంగా ఆయన కాశీ విశ్వనాథుడ్ని దర్శించుకున్నారు. తాజాగా ఈ ఫొటోలను తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేశారు విజయ్ దేవరకొండ. ప్రియమైన వ్యక్తులతో కలిసి చేసిన కాశీ యాత్ర ఎన్నో మధురానుభూతులను మిగిల్చిందని, మన ధార్మిక సంస్కృతితో మమేకమవుతూ చేసిన గొప్ప ప్రయాణమిదని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. విజయ్ దేవరకొండ షేర్ చేసిన ఫొటోల్లో దర్శకుడు వంశీ పైడిపల్లి, అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి కూడా ఉన్నారు



## ప్రభాస్ 'ఫౌజీ'లో బ్రిటిష్ యువరాణిగా బాలీవుడ్ నటి.!



అగ్ర కథానాయకుడు ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు సమాచారం. అందుకే ఈ మూవీ టైటిల్ 'ఫౌజీ' అయితే బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో రానుండగా బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కీలకమైన బ్రిటిష్ యువరాణి పాత్రలో బాలీవుడ్ నటి ఆలియా భట్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువరాణి పాత్ర ఈ సినిమాలో కీలకం కావడంతో.. ఆలియా భట్‌ని తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ నటిస్తున్నాడు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీలో చేరికలు




**శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్ )** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, కాసరం పంచాయతీ నుండి 50 కుటుంబాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి మంగళవారం జనసేన పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలలో చేస్తున్న అభివృద్ధి చూసి ,ఆయన నాయకత్వంలో తమ పంచాయతీలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. గ్రామాల్లో ప్రతి సమస్య ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా పరిష్కరిస్తామని వినుత హామీ ఇవ్వడం జరిగింది.

## శ్రీకాళహస్తి దేవస్థానాన్ని దర్శించుకున్న కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ )ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి విచ్చేశారు వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఆధ్వర్యంలో దక్షిణ గోపురం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణం నందు ఆమెకు వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వాదం ఇవ్వగా స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని ఆలయ ఈవో బాపిరెడ్డి అందజేశారు.

## ప్రజలను ఆకట్టుకుంటున్న రాతిస్తంభాలపై నందీశ్వరుడు



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ )** ఏపీ సీడ్స్ కూడలి వద్ద ఉన్న ఆర్చి నుంచి రామసేతు వంతెన వరకు నూతన హంగులతో నిర్మాణం చేపట్టిన డివైడర్ లో పచ్చదనాన్ని పెంపొందించే విధంగా చెట్లను ఏర్పాటు చేసి, మధ్య మధ్యలో ఆర్నమెంట్ స్టోన్ పిల్లర్ ఏర్పాటుచేసి ఈ అద్భుతమైన రాతి స్తంభాలపై నందీశ్వరుని కొలువు తీర్చడం పలువురిని ఆకట్టుకుంటుంది. మరియు కింద పచ్చదనాన్ని పెంపొందించే విధంగా నూతన మొక్కలను ఏర్పాటు చేసి అందులో వివిధ రకాల పూల చెట్లను ఏర్పాటు చేయడం అత్యంత అద్భుతంగా సుందరీకరణ తెలుస్తుంది. దీంతో శ్రీకాళహస్తిలోని ప్రజలు గతంలో తిరుమల వెళ్ళినప్పుడు ఇలాంటి సుందరీ కారణమైన డివైడర్ లను చూసేవారమని ,అయితే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తిని సుంద్రీకరణంగా తీర్చిదిద్దేందుకు మొదటినుంచి ఆసక్తి చూపించే వారిని, అందుకు నిదర్శనంగా నేడు ఈ డివైడర్ ను అత్యంత అద్భుతంగా ఏర్పాటు చేయడం ప్రజలు హర్షిస్తూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

ఇక ఈ డివైడర్ పై ఉన్న చెట్లు మరియు రాతి స్తంభాలపై అధ్యత అద్భుతంగా విద్యుత్ దీపాలంకరణ చేస్తే ఇంకా మహాద్భుతంగా ఉంటుందని ప్రజలు వారి ఆశను వ్యక్తం చేస్తున్నారు .ఈ దిశగా ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి ఈ డివైడర్ ను మరింత సుందరి కారణంగా తీర్చిదిద్దేందుకు ఈ డివైడర్లపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే బాగుంటుందని .స్థానికులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్ )ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం స్వామి అమ్మవాళ్ళ దర్శనార్థం దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్, ఎండోమెంట్ కమిషనర్ తిరుపతి ఆర్.జె.సి విచ్చేశారు. వీరిని ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి ,స్వామి అమ్మ వాళ్ళ ప్రత్యేక దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. దర్శనానంతరం మృత్యుంజయ ఆలయ ప్రాంగణం నందు వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వగా, స్వామి అమ్మవాళ్ళ తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఈవో బాపిరెడ్డి. అనంతరం ఈనెల 21వ తేదీ నుంచి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను పరిశీలించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్, ఎండోమెంట్ కమిషనర్ తిరుపతి ఆర్.జె.సి ఏర్పాట్లను పరిశీలించి క్యూలైన్లను భక్తులు ఆలయంలోనికి ప్రవేశించు మరియు వెలుపలకు వచ్చు క్యూలైన్ల మార్గాలను పరిశీలించి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ముందుగా శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి సన్నిధానం వద్ద దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్, ఎండోమెంట్ కమిషనర్ తిరుపతి ఆర్.జె.సి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి శేషవస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ మురళి,ఏ.ఈఓ లోకేష్ రెడ్డి, ప్రోటోకాల్ ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, కిషోర్ మరియు దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక

# అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం, ఆశీర్వచనం అందజేసిన అర్చకులు



**వేములవాడ (ప్రశ్నా న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహదారు నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ,ఎమ్మెల్యే లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.

### ఆలయ విస్తరణ పనులపై సీఎం ఆరా

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనులు టెండర్ దశలో ఉన్నాయని వివరించారు.

ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో లాగా పనుల్లో జాప్యం చేయకుండా ఆలయం విస్తరణ పనులను వేగవంతం చేయాలని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వేములవాడ ప్రజలు రాజన్న భక్తులు ఎంత కాలం నుంచి ఎదురు చూస్తున్నా రోడ్డు వెడల్పుకు సంబంధించి భూ సేకరణ కోసం నిధులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

### మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భక్తులకు శీఘ్ర దర్శనం, క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు ముమ్మరం చేసి రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించి మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో కే వినోద్, ఏ ఈ ఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అర్చకులు చంద్రగిరి శరత్, గోపన్నగారి చందు, మామిడిపల్లి శరత్, వెంకన్న తదితరులు ఉన్నారు.

# భూ బదలాయింపుతో పేదలకు న్యాయం: ఎమ్మెల్యే

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నూటికి 70'/. శాతం రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూములున్నాయి. రక్షణ శాఖకు చెందిన భూముల్లో వెయ్యిలల్లో ఆవాస ప్రాంతాలు వెలిచాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో టిడిపి హయాంలో, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూముల్లో ఉన్న స్థలాలను "భూ బదలాయింపు కింద పేదలకు పట్టాలు అందజేసిన ఘనత మాజీ సిఎం,కి.శే: ఎన్టీఆర్ కే చెందింది. గత"25"ఏళ్ల తర్వాత కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేదల ఇండ్ల కోసం ఆలోచిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అందజేసే విధంగా అడుగులు వేస్తున్నారు. సీయన్టీ ప్రాంతంలో సుమారు "10"వేల మంది ఏవియేషన్, రక్షణ భూముల్లో నివాసం ఉంటున్నారు. సమస్యలు తొలగాలంటే సిఎం రేవంత్ రెడ్డితో మాత్రమే సాధ్యమని, ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.**

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ జిల్లాలో సుమారు "24" నియోజకవర్గాలు ఉన్న విషయం విదితమే.కానీ "23 నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం పాలన, గ్రేటర్ హైదరాబాద్ పాలకమండలి ద్వారా అభివృద్ధి మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.ఈ ఇరవై మూడు కాన్సియస్నెస్ లో మౌలిక సదుపాయాల కల్పనలో కార్పొరేటర్లు రాజీపడకుండా పోట పోటిగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు.ఇదంతా రూపాయి నాణానికి ఒకవైపు, మరోవైపు ఎంటి అంటే ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాన్సియస్నెస్ పూర్తిగా విరుద్ధంగా పరిపాలన అందిస్తున్న రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు."1953 నా ఏర్పడిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం (ఎస్సీ నియోజకవర్గం) బోర్డు ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం ఉండదు,నగర పాలక సంస్థ ఇటువైపు కన్నెత్తి కూడా చూడదు.అంతా ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ అధికారి మాత్రమే పరిపాలన అందిస్తున్నారు.కాలం చెల్లిన చట్టాలతో కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో అప్పటి సిఎం నందమూరి తారక రామారావు పుణ్యమాంటు, స్థానిక ఎమ్మెల్యే కి.శే: సాయన్న సిఫార్సుతో రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూముల్లో వెయ్యిలల్లో నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్న ప్రతి పేదవాడికి పట్టాలు అందజేశారు.ఉదాహరణకు బాపూజీ నగర్, నందమూరి తారక రామారావు నగర్ పలు ప్రాంతాల్లో పట్టాలు అందజేసిన విషయం అందరికి తెలిసిందే.రోజు రోజుకీ నగరం విస్తరించడంతో సిటిలో గజం స్థలం పేదవాడికి అందని ద్రాక్షలా తయారయింది.దేశంలో మెట్రోపాలిటన్ సిటిలల్లో ఒకటైనది హైదరాబాద్.మారు మూల ప్రాంతాల నుంచి వలస వచ్చిన పేదలు,మధ్యతరగతి కుటుంబాలు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఏవియేషన్, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భూముల్లో వెయ్యిలల్లో ఆవాస ప్రాంతాలు వెలిచాయి.కంటోన్మెంట్ లో ఉన్న బస్తిలను చూసి ఏదైనా తన వంతు సాయం చేయాలి అనే కోణంలో "శ్రీ గణేష్ ఫౌండేషన్"ఏర్పాటు చేసి పేదలకు సహాయం చేయడమే కాకుండా, మౌళిక సదుపాయాల కల్పనలో బోర్డు అధికారులతో చర్చించి సమస్యలు పారద్రోలే విధంగా సహయపడ్డ వ్యక్తి "శ్రీ గణేష్".ఎంత సహాయం చేసిన సమస్యలు పునరావృతం అవుతుండడంతో ,ఇలా కాదు నేనే ఎమ్మెల్యే ని అవుతే ప్రజలకు పూరి స్థాయిలో సేవ చేసే అవకాశం ఉంటుందని తెలుసుకోని గత రెండు పర్యాయాలు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూశారు. మూడో సారి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే శ్రీ గణేష్.తనదైన శైలితో ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కలుస్తూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధి కోసం చర్చిస్తూ నిధులు సమీకరణ చేస్తున్నారు.అదిగాక బోర్డు పరిధిలో ఉన్న రెండు జాతీయ రహదారులపై వెలుస్తున్న ఎలివేటెడ్ కారిడార్లు.వాటి వల్ల రోడ్డు వెడల్పులో భాగంగా నష్టపోతున్న బాధితులకు నష్టపరిహారం కింద "కంపెజేషన క్యాష్ అవార్డు" అందేవిధంగా చూస్తున్నారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు ఆయన స్టైల్ లో దూకుడు పెంచుతూ ప్రజలకు దగ్గరౌతున్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న పేదలు "ఉత్తరయ్య గుడిసెలు"సివిల్ సర్వే



నెంబర్ "74"లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారు.రెడ్డి కాంపౌండ్, సెంట్రల్ బ్యాటరీ, "108"బజార్,కంశారి బజార్, ఫిషర్ పూర, సాయి బాబా హోట్స్, పెన్షన్ లైన్ తదితర ప్రాంతాల్లో వెలిసిన ఇండ్లను భూ బదలాయింపు కింద పేదలకు పట్టాలు అందజేయాలనే పట్టుదలతో, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.సానుకూలంగా స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## దీప్షిఖ మహిళా క్లబ్ ప్రతినిధుల సమావేశం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** దీప్షిఖ మహిళా క్లబ్ ఎన్జీవో 60 సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తుందని అధ్యక్షురాలు రాధిక మలాని అన్నారు.మంగళవారం మేడ్చల్ మండల పరిధిలోని భద్రుక స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆడిటోరియంలో దీప్షిఖ మహిళ క్లబ్ ప్రతినిధులు,సభ్యులు సమావేశం నిర్వహించారు. విశేషమైన మహిళలకు ప్రోత్సాహం అందించడంతోపాటు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా దీప్షిఖ మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాధిక మలాని మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా దీప్షిఖ మహిళ క్లబ్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అదే ఎన్జీవో ద్వారా 1400 మందికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా హైదరాబాదులోని అమీర్పేటలో కన్యా గురుకుల్ పాఠశాల,దీప్షిఖ ఒకేషనల్ జూనియర్ కళాశాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు.దీప్షిఖ మహిళ క్లబ్ ఎన్జీవో సమాజంలో వెనుకబడిన తరగతుల వారి కోసం పనిచేస్తుందని అన్నారు.ఈ సమావేశానికి భద్రుక స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ వేదికను అందించినందుకు ఆ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రాధిక మలాని, ఐపిపి సునీత గజ్జర్, ఉపాధ్యక్షురాలు ప్రియాంక బహెతి, కార్యదర్శి సంగీత జైన్, కోశాధికారి భావన సాంగి, జాయింట్ సెక్రెటరీ మీనాక్షి బురారియా, జాయింట్ ట్రెజరర్ శివాని తిబ్రేవాలా, సభ్యురాలు ఇంద్ర ధోచనియ, సలహాదారు ఉషా సాంగ్ తో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కమర్షియల్ సంస్థల నుండి వ్యర్థాల సేకరణ ఏజెన్సీ సంస్థలే సేకరించాలిం కమిషనర్



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** నగరంలో మార్చి 1వ తేదీ నుండి రోడ్ల మీద వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని, స్వచ్ఛ గుంటూరుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో పారిశుధ్య పనులు, ట్రేడ్ లైసెన్స్ లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కమర్షియల్ సంస్థల నుండి వ్యర్థాల సేకరణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా వ్యర్థాల సేకరణ ఏజన్సీలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తామన్నారు. ప్రతి కమర్షియల్ సంస్థ నుండి సదరు ఏజన్సీనే వ్యర్థాలు సేకరణ చేయాలని, ప్రజారోగ్య కార్మికులు చేయడానికి వీలు లేదన్నారు. బుధవారం నుండి వార్డ్ సచివాలయం పరిధిలో ప్రతి సంస్థకు వ్యర్థాలను సేకరణ సంస్థలకే ఇవ్వాలని, రోడ్ల మీద వేస్తె మార్చి 1వ తేదీ నుండి భారీ మొత్తంలో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని అవగాహన కల్గించాలని ఆదేశించారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇళ్లల్లో వారు కూడా ప్రజారోగ్య కార్మికులకే వ్యర్థాలను అందించాలని, రోడ్లు, డ్రైన్లు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేస్తె అపరాధ రుసుం విధించడం జరుగుతుందని, సదరు అంశాన్ని ప్రజలకు తెలియచేయాలన్నారు.

ఈ నెల 25 నాటికి కార్మికుల రేషనలైజేషన్, ట్రాక్టర్లు, కాంపాక్టర్లు, పుష్ కాట్స్, ఈ–ఆటోలు, బిన్స్ కేటాయింపు పూర్తి చేయాలని సిఎంఓహెచ్, ఎంహెచ్ఓలను ఆదేశించారు. అలాగే మార్చి 1వ తేదీ నుండి 30 మంది కార్మికులతో 2 బృందాల ద్వారా నగరంలో క్విక్ యాక్షన్ టీం లను ఏర్పాటు చేస్తామని, పారిశుధ్య సమస్యలపై అందే ఫిర్యాదులను గంటల వ్యవధిలో పరిష్కారానికి సదరు టీం ల ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ పిజె అమృతం, ఎంహెచ్ఓ రవిబాబు, వెటర్నరీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంహెచ్ఓలు రాంబాబు, ఆనందకుమార్, శానిటరీ సూపర్వైజర్లు అయుబ్ ఖాన్, సోమశేఖర్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీ మరిచిన అధికారులు గుర్తుచేసిన జర్నలిస్టులు

- రోడ్ల గుంతలపై కథనాలు రాసి రాసి విసిగి చెందిన రిపోర్టర్లు
- సమస్యలు, అవినీతి అక్రమాలపై ఎన్ని కథనాలు వచ్చిన స్పందన మరిచిన ప్రభుత్వ అధికారులు
- ప్రమాదకరంగా ఉన్న గుంతను స్వయంగా పూడ్చిన జర్నలిస్టులు
- అధికారుల తీరిపై దుమ్మెత్తి పోస్తున్న జనం, జర్నలిస్టులకు అభినందన వెల్లువ
- ప్రమాదాలు జరిగిన పట్టించుకోని అధికారులు, ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న బాధలేని కఠిన మనుషులు
- గుంతలతో తరచూ ప్రమాదాలతో ఆసుపత్రి పాలవుతున్న వాహనాదారులు
- ప్రభుత్వ ప్రతి శాఖలో విధులు నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యంగా మారిన అధికారులు
- 2014 తర్వాత అధికారులలో పూర్తి అలసత్వం, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం
- అధికారుల తీరును చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైన మంత్రులు, ముఖ్యమంత్రి








**ఎల్లారెడ్డిపేట ( ప్రశ్న న్యూస్)** జనం కోసం జర్నలిస్టులు అనే నినాదంతో సామాజిక సేవలో తాము భాగస్వాములం అవుతామని నిరూపించారు ఎల్లారెడ్డి పేట మండల జర్నలిస్టులు. సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి లోని పదిర బ్రిడ్జి సమీపంలోని రహదారిపై పెద్ద గుంత ఏర్పడి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారిపై ప్రమాదకర గుంత ఏర్పడటం వాహనాదారులు అనేక ప్రమాదాలకు గురై ఆందోళనగా వ్యక్తం చేయడం, పత్రికల్లో వార్తలు పలుమార్లు ప్రచురితమయిన అధికారులు డ్యూటీ మర్చిపోయి కేవలం నెల నెల జీతాలు తీసుకుంటూ విధులు నిర్వహించకపోవడం దానికి తోడు ప్రజాప్రతినిధులు ఆ గుంతను పూడ్చడములో ఎవరు పట్టించుకోక పోవడంతో ఆ గుంత అలాగే మిగిలి పోయింది. ప్రజల ప్రాణాల పై ఎవరికి పట్టింపు లేకుండా పోయింది. వందలాది వాహనాలు ఆ బ్రిడ్జి పై నుండి వెళుతుంటాయి. బ్రిడ్జికి ప్రక్కనే ఏర్పడ్డపెద్ద గుంత ఆర్ అండ్ బి అధికారుల, స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అలాగే మిగిలిపోయి వుండటాన్ని గుర్తించిన ఎల్లారెడ్డి పేట ప్రెస్ క్లబ్ కు చెందిన జర్నలిస్టులు ప్రమాదాలు జరగకుండా తామున్నామంటూ ముందుకు వచ్చారు. ప్రజల ప్రాణాలు కాపాడాలని నిర్ణయించి జనం కోసం జర్నలిస్టు అనే నినాదంతో పదిర బ్రిడ్జి పై ఏర్పడ్డ గుంతను పూడ్చడానికి అవసరమయిన కంకర, సిమెంట్, మిక్చర్ ను ట్రాక్టర్ లో తీసుకొని వెళ్లి జర్నలిస్టులు శ్రమదానం చేసి సిమెంట్ తో గుంతను పూడ్చి వేశారు. అధికారులు చేయవలసిన పనిని జర్నలిస్టులు చేయడం అధికారులకు చెంపపెట్టువంటిదని నిజమైన అధికారులు సిగ్గుపడాల్సిన విషయమని వాహనాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పూడ్చిన గుంత పై సిమెంట్ ఆరిపోయేలా, వాహనాలు వెళ్లకుండా అడ్డుగా చెట్ల కొమ్మలు, కర్రలు పెట్టి రక్షణ చర్యలు చేపట్టారు. ప్రమాదకర గుంతతో ప్రజల ప్రాణాలు పోకుండా ముందుకు వచ్చి శ్రమదానం చేసిన జర్నలిస్టులను పలువురు అభినందించారు.

### ప్రధాన మార్గల్లో పరిస్థితి దారుణం

రహదారుల పై ప్రధాన మార్గాలలో అనునిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటుండడం గమనార్హం. ఇకనైనా మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు తమ బాధ్యతను గుర్తు చేసుకొని ప్రభుత్వ అధికారులు, పాలకులు పట్టించుకొని రోడ్డు బాగుచేయాలని గ్రామీణులు వేడుకుంటున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు ఆయువుపట్టువులాంటి రహదారులు దారుణంగా మారాయి. ప్రధాన రహదారులు రాళ్లు తేలి, గుంతలమయమైపోయాయి. అత్యంత ప్రమాదకర పరిస్థితిల్లో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. నరకానికి నకళ్లుగా మారిన పల్లె దారుల్లో ఒళ్లు హూనమవ్వాల్సిందే. ప్రదాన రహదారులన్నీ ఇదే పరిస్థితి. ఎలక్షన్ల ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే ప్రజా ప్రతినిధులు పట్టించుకొనే వారు లేక, బాగు చేసే పాలకులు చవిచూడక. రోడ్డు కష్టాలు కొనసాగక తప్పవని గ్రామీణుల్లో నైరాశ్యం నెలకొంది. ప్రధాన మార్గాలన్నీ ప్రజల ప్రాణాలకు గండంగా తయారయ్యాయి.

### మూల మలుపుల వద్ద భారీ ప్రమాదాలు

ప్రధానంగా రోడ్డు మలుపుల వద్ద అటువైపున ఏ వాహనం వస్తోందో తెలియక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల వారుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు అనేకసార్లు అదుపుతప్పి ఆసుపత్రుల పాలు అయిన సందర్భాలు ఉన్నాయి. రైతులు కూరగాయలను మార్కెట్‌కు తరలించే క్రమంలో, ధాన్యం సరఫరా చేసే వాహనాలు అనేకసార్లు బోల్తా పడిన సందర్భాలు అనేకం. ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి ఆసుపత్రి పాలైన బాధితులు చాలామంది ఉన్నారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఖద్దర్ చొక్కా నాయకులు, అధికారులు తెలిసి తెలియనట్లు వెళుతుండడం ఏంటో అర్థం కావడం లేదు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డుకు మరమ్మతులు చేస్తారని ఆశిద్దాం.


# అనుమతి లేని స్పీడ్ బ్రేకర్లు

## - రోడ్ల ఆక్రమణలపై చర్యలేవి

- "ముఖ్యమంత్రికి కాలనీవాసుల గోడు"
- కట్టలు నిర్మించి రోడ్ల ఆక్రమణ
- స్పందనలేని అధికార యంత్రాంగం
- ఇంటింటికి స్పీడు బ్రేకర్లు - అటకెక్కిన రోడ్డు నిబందనలు
- మౌళిక సదుపాయాల కల్పణలో కార్పోరేషన్ విఫలం
- ప్రజా సమస్యలపై సోయి లేని కార్పోరేషన్ కమీషనర్







**బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్)** బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధి 31 వ వార్డు లోని శ్రీసాయి బాలాజీ హెూమ్స్ పేస్ 2 లోని ప్రధాన రోడ్లపై నిబంధనలను ఉల్లంఘించి ఇంటింటికి అక్రమంగా నిర్మించుకున్న స్పీడ్ బ్రేకర్లు కాలనీ వాసులకు ప్రాణ సంకటంగా మారాయి. ముఖ్యంగా శ్రీసాయి బాలాజీ హెూమ్స్ లోని రోడ్ నంబర్ 1, 2, 3 లపై నిబంధనలకు నీళ్ళోదిలి ఇష్టానుసారం స్పీడ్ బ్రేకర్ల పేరుతో రోడ్లపై చిన్నపాటి ఆనకట్టలను నిర్మించుకోవడంతో వాహనదారులు ప్రమాధల బారిన పడి తీవ్ర ముప్పు వాటిల్లడమే కాక, వాహనాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి నిత్యం రోడ్లపై కట్టిన కట్టల మూలంగా ద్విచక్ర వాహణదారులు ప్రమాధాల భారిన పడడమేకాక వాహణచోధకులతో పాటు వారితో ప్రయాణించే వారు కూడా డిస్కు వంటి పలు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. దీనిపై ఎన్నోసార్లు తమ గోడును మున్సిఫల్ కార్పోరేషన్ కమీషనర్ కు విన్నవించినను స్పందన లేదని కాలనీవాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రతి ఇంటి ముందు రోడ్లపై ఇటుకలు, సిమెంట్, కంకర ఉపయోగించి పకడ్బందిగా చిన్న పాటి కట్టలు నిర్మించుకొని రోడ్డు ఆక్రమణలకు పాల్పడుతుండడం వల్ల పైనుండి వచ్చే నీరు నిలిచిపోవడంతో వాహణాలు అదుపుతప్పి ప్రమాధాలు జరుగుచుండడం వంటి సంఘటనలు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారాయి. దీనిపై తాము మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ కు ఎన్నో సార్లు వినతులను అందజేసినను సమస్యపై కనీసం స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదిలాఉండగా గత శనివారం నాడ కాలనీకి చెందిన ఒక మహిల తన కుమారునితో పాటు టూవీలర్ వాహణంపై వెళ్తుండగా రోడ్ నంబర్ 1 కుంట సమీపంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ వద్ద జరిగిన ప్రమాధంలో కాళ్ళు, చేతులు, తలకు తీవ్ర గాయలవ్వడంతో డాక్టర్ల సలహ మేరకు 24 గంటల పాటు అబ్సర్వేషన్లో ఉంచారని, ఇలాంటి ప్రమాధాలకు భాధ్యత ఎవరు వహిస్తారు భాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నిబందనలకు నీళ్ళోదిలి అక్రమంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లతో పాటు రోడ్లపై గృహనిర్మాణ సామాగ్రిని డంప్ చేసి రోడ్ల ఆక్రమణకు పాల్పడడంతో జరుగుచున్న ప్రమాధాలతో వాహణధారులు ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కొంటున్నను కార్పోరేషన్ సిబ్బందిలో చలనం లేకపోవడం గమనార్హం. ఇక తమ గోడుపై మున్సిఫల్ శాఖామాత్యులుగా ఉన్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి స్పందించి కాలనీ రోడ్లపై నిబంధనలకు వ్యతిరేకంగా వేసిన కట్టలను (స్పీడ్ బ్రేకర్లు) పూర్తి స్థాయిలో తొలగించిఒ అక్రమంగా రోడ్ల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుచున్నరు.

# ఫలించిన హైడ్రా చర్యలు

## - బతుకమ్మకుంటలో ఉప్పొంగిన నీరు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో గల బతుకమ్మకుంటలో హైడ్రా వర్గాలు చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించాయి. ఇక్కడ జేసీబీలతో మోకాలి లోతు వరకు తవ్వగానే నీరు ఉబికి వచ్చింది. దీంతో హైడ్రా అధికారులతో పాటు స్థానికులు ఆశ్చర్యపోయారు. పునరుద్ధరణ పనులు జరుగుతున్నప్పుడు ఎక్కడో పైపు లైన్ పగిలి నీరు ఉబికి వచ్చిందని కొంతమంది అనుమానం వ్యక్తం చేశారు.

దీంతో, ఎక్కడైనా పైపు లైన్ పగిలిందా? అనే కోణంలో జలమండలి అధికారులు పరిశీలన జరిపారు. కానీ పునరుద్ధరణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ఎక్కడా, ఎలాంటి పైపు లైన్ లేదని, భూగర్భం నుండి మాత్రమే నీరు ఉబికి వచ్చిందని నిర్ధారించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. "మోకాలి లోతుకే ఉప్పొంగిన గంగ, హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట" అంటూ హైడ్రా ట్వీట్ చేసింది.

# కుంభమేళాలో పవన్ కళ్యాణ్

## - సతీసమేతంగా పుణ్యస్నానం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. తన భార్య అన్నా లెజినోవా, కొడుకు అకీరానందన్, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తో కలిసి మహాకుంభమేళాకు వెళ్లిన పవన్ అక్కడ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించారు. సనాతన మాలలో ఉన్న పవన్ కళ్యాణ్ జంధ్యం ధరించి ఒంటిపై షర్ట్ లేకుండా సంప్రదాయాన్ని అనురిస్తూ పవిత్ర స్నానం చేశారు. పవన్ తో పాటు డైరెక్టర్ త్రివిక్రమ్, అకీరా, అన్నా లెజినోవా కూడా త్రివేణి సంగమంలో మునిగి 144ఏళ్లకోసారి వచ్చే వేడుకలో భాగస్వామ్యమయ్యారు. మహా కుంభమేళా నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే అత్యద్భుతంగా ఉందన్నారు పవన్ కళ్యాణ్. ప్రత్యేకించి ఉత్తప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి వీరికి సహాయసహకారాలు అందిస్తున్న మోదీ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. కోట్లాది మంది భక్తులు వస్తున్నా వీలైనంత ఇబ్బంది లేకుండా వాళ్లంతా పుణ్య స్నానాలు ఆచరించేలా చేయటం నిజంగా గొప్ప విషయం అన్నారు పవన్ కళ్యాణ్. ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు సామాన్య భక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న సంగతి తెలిసిందే. ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు కూడా ఆదివారం పుణ్యస్నానాలు ఆచరించారు.

## బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే

# ఉక్కు ఫ్యాక్టరీ పెట్టవచ్చు కదా

## - రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయవచ్చు కదా అని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఆలోచన ఉంటే రాష్ట్ర ప్రభుత్వమే అక్కడ పరిశ్రమను నెలకొల్పి ఉద్యోగాలు ఇవ్వవచ్చని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు భారీగానే నిధులు కేటాయించామని వెల్లడించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం రూ.6,300 కోట్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు. కాజీపేటలో కోచ్ రైల్వే ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మేకిన్ ఇండియాకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు వేలాది కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్రం ఇంత చేస్తుంటే, బయ్యారంలో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకోవచ్చు కదా అని ఆయన అన్నారు. రాష్ట్రాల వారీగా కులగణనకు తమ పార్టీ అనుకూలమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588